ఆంధ్రజ్యోతి

**Thursday, January 6th, 2011**

# జైన్ పాఠశాల వార్షికోత్సవం



**సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యం**

బెంగుళూరు, జనవరి 5 (ఆన్‌లైన్) : స్థానిక జైన్ ఇంటర్‌నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాలలో 11వ వార్షికోత్సవాలు కనుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గ్రూప్ చైర్మన్ డాక్టర్ ఆర్.చన్‌రాజ్ జైన్ అధ్యక్షత వహించారు. అనంతరం 200 మందికి పైగా పాఠశాల విద్యార్ధులు సమర్పించిన రకరకాల నృత్యరూపకాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్ధులనుద్దేశించి ప్రసంగించిన చైర్మన్ చన్‌రాజ్ జైన్ విద్యలోనే కాకుండా ఆటపాటల్లోనూ విద్యార్ధులు రాణించాలని పిలుపునిచ్చారు. గత 11 సంవత్సరాలుగా పాఠశాల వార్షికోత్సవాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తుండడం సంతోషకరమన్నారు.